తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
20 మే 2026
పేజీలు : 08
Follow :



# గుట్టలను మింగేస్తున్న క్రషర్ కంపెనీలు

## అక్రమ క్రషర్ మిషన్లకు కేరాఫ్‌గా కందుకూరు?

### అనుమతులు గోరంత... తవ్వోది కొండత...!

- నిద్రమత్తులో మైనింగ్ శాఖ అధికారులు...?
- రాచులూరులో 1000 అడుగుల లోతు తవ్వకాలు
- కటికపల్లి వైపు చూడండాన్ని కలెక్టర్ ను వేడుకుంటున్న కటికపల్లి గ్రామస్థులు
- క్రషర్ మిషన్ల వల్ల అవస్థలు పడుతున్నాము కటికపల్లి గ్రామస్థులు

**మహేశ్వరం, మే 19 (జనంసాక్షి) :**
మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం అక్రమ క్రషర్ మిషన్లకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాచులూరు-కటికపల్లి గ్రామాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న భారీ బ్లాస్టింగ్‌లు గుట్టలను మింగేస్తుండగా, గ్రామాలపై దుమ్ము, శబ్ద కాలుష్యం ముసురుకుంటోంది. ర్యాంక్స్ సిలికాన్, స్టార్ కే రాక్ స్టాండ్ క్రషర్ కంపెనీలు గోరంత అనుమతులతో కొండంత తవ్వకాలు చేపట్టి సుమారు 1000 అడుగుల లోతుకు గుట్టలను తవ్వేశాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. బ్లాస్టింగ్‌ల ప్రభావంతో ఇళ్ల గోడలు చిట్లిపోతుండగా, పంటలు ఎండిపోతున్నాయి. శ్వాసకోశ వ్యాధులతో ప్రజలు బాధపడుతుండగా, పక్షులు, పశువులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ మైనింగ్, రెవెన్యూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు నిద్రమత్తులో ఉన్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు. అక్రమ క్రషర్ కంపెనీలపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కటికపల్లి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాచులూరు గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న ర్యాంక్స్ సిలికాన్ క్రషర్ కంపెనీ, స్టార్‌కే స్టాండ్ క్రషర్ కంపెనీ వల్ల కటికపల్లి గ్రామంలోని ఇండ్లలలో గోడలు కూలిపోతున్నాయి.పచ్చని చెట్లు,పంట పొలాలు ఎండి పోతున్నాయి. క్రషర్ కంపెనీల నుంచి భారీ శబ్దం వల్ల వ్యవసాయ బోరు మోటార్లు పూర్తిగా దెబ్బతింటున్నాయి. క్రషర్ కంపెనీ నుంచి వెచ్చే దుమ్ము వల్ల కటికపల్లి గ్రామంలో శ్వాసకోస వ్యాధితో ప్రజలు బాధపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అక్రమ క్రషర్ కంపెనీలపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.



కటికపల్లి గ్రామస్థుడు....శ్రీకాంత్



## లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్
# భూ సేకరణకు గ్రీన్ సిగ్నల్

### మంత్రులు ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశాలు
- తాగునీరందించడమే ముఖ్యోద్దేశం : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**రంగారెడ్డి ప్రతినిధి, మే 19 (జనంసాక్షి) :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అదేవిధంగా పాలమూరు జిల్లాలోని ఇతర ప్రాజెక్టుల విషయాల్లో కూడా భూసేకరణ ప్రక్రియలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు శాసనసభ్యులతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సమావేశమయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ముఖ్యమంత్రి కీలకమైన సూచనలు చేశారు. జిల్లాలోని ప్రాజెక్టుల భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

**రైతులకు మేలు చేసేలా : వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యే**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూసేకరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు షాద్‌నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. త్వరలోనే భూసేకరణ ప్రక్రియ అనంతరం లక్ష్మీదేవిపల్లె రిజర్వాయర్ నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించి ఈ ప్రాంత రైతాంగానికి సాగు, తాగునీరు అందించాలనే ముఖ్య ఉద్దేశంతోనే తాము ప్రయత్నిస్తున్నామని, గత ప్రభుత్వ హయాంలో సరైన విధివిధానాలు లేక గత పాలకుల నిర్లక్ష్యంతోనే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి నోచుకోలేకపోయిందన్నారు.

## గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ
# అధ్యక్షులుగా బింగి సాయికార్త్



**ముషీరాబాద్, మే 19 (జనం సాక్షి):**
గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బింగి సాయి కీర్తి(బాబ్జి) నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు పదవి బాధ్యతను అప్పగించినందుకు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , డిసిసి సికింద్రాబాద్ అధ్యక్షుడు దీపక్ జన్ లకు కృతజ్ఞత తెలిపారు. పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధిని ప్రజలు విస్తృతంగా ప్రచారం చేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులందరినీ కలుపుకొని డివిజన్లో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలి

## 7.50 లక్షల చెక్కులు పంపిణీ

- కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోవాలని సూచన
- రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధి
- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్



మోమిన్‌పేట, మే 19 (జనంసాక్షి): ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని నిరుపేద గ్రామీణ ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నే శంకర్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని 11 మంది లబ్ధిదారులకు 7.50 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచి ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. అర్హులందరూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకొని లబ్ధి పొందాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హేరాజ్ సత్యనారాయణ గౌడ్, మహేందర్ చారి, గిరీష్ సింగ్ చౌహాన్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యశాఖ అధికారి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి)** రంగారెడ్డి జిల్లా పరిధిలోని మైలార్ దేవ్ పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.స్వర్ణ కుమారి అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను , సిబ్బంది హాజరు పట్టికను ఆసుపత్రిలోని బెడ్లను, కాలం చెల్లిన మందులను ఆసుపత్రి ఆవరణను పరిశీలించారు. గర్భిణీలకు సరైన వైద్య సేవలు అందుతున్నాయా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, అన్ని రకాల వైద్య సేవలను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలని ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్ ఏర్పాటు చేయాలని అలాగే మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని రక్తహీనత ఉన్నవారికి సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారు వేచి ఉండే ప్రాంతంలో కూర్చునే ఏర్పాట్లు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు




అందించాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యల మేరకు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యలు చేరుకోవాలని, వైద్యులు మరియు సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సేవా భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బంట్వారం మండల కేంద్రంలో పారిశుద్ధ్యంపై అసంతృప్తి చెందుతున్న గ్రామ ప్రజలు



**బంట్వారం మే 14 (జనం సాక్షి)** బంట్వారం మండల కేంద్రంలోని కొన్ని కాలనీలలో మోరీలను అపరిశుభ్రంగా ఉన్న వాటిని సక్రమంగా శుభ్రపరచడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అపరిశుభ్రంగా ఉన్న మోరీల కొంతకాలంగా మొరుగునీరు నిలిచి ఉండడం చుట్టూ గడ్డి పెరిగిపోవడంతో పాటు చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు. దీంతో దోమలు పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ వెంటనే స్పందించి మోరీలు శుభ్రం చేయించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని ఉన్న డబ్బులు ఉడ్చేశాడు

అంబర్పేట్ మే 19 (జనం సాక్షి ) సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ అయినా ఫేస్బుక్ ద్వారా ఫిర్యాదుదారులతో పరిచయం ఏర్పరచుకొని ఉద్యోగం ఇప్పిస్తారని తప్పుడు హామీలు ఇచ్చి తరువాత వాట్సాప్ ద్వారా నకిలీ జాయినింగ్ ఆర్డర్లు పంపించి మోసపూరిత ఉద్దేశంతో ఫేక్ బ్యాంక్ ఖాతాలలో డబ్బులు జమ చేయించుకొని మోసాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు చేశారు. అంబర్పేట్ పోలీస్ స్టేషన్ ఎస్ .హెచ్ .ఓ. టి. కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు టి. కిషోర్ వయస్సు 33 సంవత్సరాలు వృత్తి సాఫ్ట్వేర్ ఇంజనీర్, నివాసం కూకట్పల్లి హైదరాబాద్.



స్వస్థలం నిజామాబాద్. నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు చేయగా రెండు లక్షల నగదు, సిమ్ కార్డులు, డెబిట్ కార్డులు, మొబైల్ ఫోన్ స్వాధీనపరుచుకున్నారు. ఫిర్యాదుదారు కోల్పోయిన మొత్తం 230000 /-లో 2 లక్షలు రికవరీ చేయగా మరో 25000/- బ్యాంకు ఖాతాలో హోల్డ్ లో వు చ్చారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచగా, కోర్టు జ్యుడీషియల్ రిమాండ్కు పంపించింది. ఈ సందర్భంగా పోలీసు వారు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ సోషల్ మీడియా ద్వారా వచ్చే ఉద్యోగాలు ఆఫర్లు మొదలైన ఆర్థిక లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సరైన ధ్రువపత్రాలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు పంపించవద్దని తెలియజేశారు.

## బంట్వారం మోడల్ స్కూల్లో బడిబాట




**బంట్వారం మే 14 (జనం సాక్షి)** బంట్వారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో బడిబాట కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ బ్యూలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య

### 41 వ వర్ధంతి సభలో పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్

**జనంసాక్షి ఫరూఖ్ నగర్** దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ షాద్నగర్ పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ అన్నారు. మంగళవారం నాడు సుందరయ్య 41 వ వర్ధంతి సభ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగింది.సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ సుందరయ్య లాంటి నిస్వార్థ నాయకులు నేటి రాజకీయాలలో లేరని, అలాంటి నాయకులు కావాలని, నిజాయితీ రాజకీయాలు చేయాలని , కార్పొరేట్, వ్యాపార రాజకీయాలు పోవాలని, కుటుంబం కంటే కూడా ప్రజలు వారి సమస్యలు పై పోరాటం చేసిన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని ఆయన స్ఫూర్తితో సమస్త సమాజం కోసం ఉద్యమిస్తామని అన్నారు. సామాజిక అసమానతలు రూపుమాపాలని అవి వర్గ పోరాటం ద్వారానే సధ్యమని నమ్మిన సిద్ధాంతం కోసం నిస్వార్థంగా ఉన్నతమైన విలువలతో జీవించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.భారతదేశంలో మొట్టమొదటిసారి వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి సంఘం ద్వారా కూలీల పోరాటాలు, భూమి పోరాటాలు నడిపిన, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ఉద్యమాలు నడిపారన్నారు.స్వాతంత్ర పోరాటంలో మరియు



తెలంగాణ రైతాంగ సైదా పోరాటానికి నాయకత్వం వహించి భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం అలుపెరగని పోరాటాన్ని చేసిన యోధులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లిన గొప్ప నేత సుందరయ్య అని అన్నారు. రానున్న కాలంలో కామ్రేడ్ సుందరయ్య స్ఫూర్తితో ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరసిల్ల పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఈశ్వర్ నాయక్ శ్రీకాంత్ లక్ష్మి మహమ్మద్ బాబు నిరంజన్ గౌడ్ కే పార్వతమ్మ అంగోత్ లక్ష్మి అంజమ్మ ప్రజా సంఘాల నాయకులు వెంకటరమణ నర్సింలు గౌడ్ బాలయ్య వెంకటయ్య రాములు ఏటూరి కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో నూతన సీసీ రహదారి నిర్మాణం పూర్తి

- పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, మే 19 (జనం సాక్షి):** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ కాలనీ ప్రజల ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ, కాలనీలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం నుంచి గాంధీ హైస్కూల్ వరకు నూతన సిమెంట్ రహదారి నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. బస్తీబాట కార్యక్రమం సందర్భంగా కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఆకారపు అరుణ్ పటేల్, రహదారి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ వాసులు మందముల పరమేశ్వర్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం సమర్పించగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. తన మాటకు కట్టుబడి పరమేశ్వర్ రెడ్డి గారు తక్కువ సమయంలోనే నిధులు మంజూరు చేయించి రహదారి నిర్మాణాన్ని పూర్తిచేయించారు. అంతేకాకుండా పనుల నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా ఉండేందుకు ఆకారపు అరుణ్ పటేల్ స్వయంగా పనులు జరుగుతున్న ప్రదేశంలో ఉండి పర్యవేక్షించడం విశేషం. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు రాగి వెంకటరెడ్డి, శివ గౌడ్, పూజారి సోమయ్య గౌడ్, హరీష్ చారి, మల్లయ్య, యాదగిరి, పొట్టేలు పరమేష్, సత్తయ్య, చోట రాజేష్, కిషోర్, భాను, కృష్ణ, నాగేష్ తదితరులతో పాటు కాలనీ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీ ప్రజలు త్వరితగతిన రహదారి నిర్మాణాన్ని పూర్తిచేసినందుకు ఆకారపు అరుణ్ పటేల్ మరియు పరమేశ్వర్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## గాలివాన బీభత్సానికి నేలకొరిగిన అరటిపంట 5 లక్షల నష్టం

**మర్పల్లి మే 19 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో సోమవారం రాత్రి గాలి మెరుపులతో కూడిన భారీ ఈదురు గాలుల తో అకాల వర్షం కురిసింది. చేతికందిన మామిడి రాలిపోవడంతో తీర్థ నష్టం వాటిల్లినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మర్పల్లి మండల కేంద్రం చెందిన రామోజీ శ్రీనివాస్ మూడు ఎకరాలలో అరటి తోటను సాగు చేశారు. రాత్రి కురిసిన భారీ ఈదుడు గాలులతో వర్షం పడడం వల్ల మామిడి తోట పూర్తిగా నేలకొరిగింది. భారీ నష్టం వాటిల్లిందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రెండున్నర లక్షల పెట్టుబడితో అరటి తోటను సాగు చేశానని, అవి నేలకొడకడంతో 5 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.



# గ్రామ వికాసమే మా లక్ష్యం

- 12 వార్డులో సీసీ రోడ్డు పనుల ప్రారంభం
- కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ప్రభాకర్



**కొందుర్గు(జనంసాక్షి)** అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. గ్రామ వికాసంలో భాగంగా కొందుర్గు మండల కేంద్రంలోని 12వ వార్డులో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంగళవారం గ్రామ సర్పంచ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రజల సౌకర్యార్థం అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలతో ఈ రోడ్డు పనులను గడువులోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిప్ప చంద్రశేఖర్, వార్డు సభ్యులు బొజ్జిగారి వాసురి, దుర్గని శ్రీను, చీలం లింగం, కటికెం వెంకటేష్, మద్ది శ్రీకాంత్, టి. నవీన్, బొజ్జిగారి నర్సింలు, అలాగే గ్రామస్తులు బి. రవీందర్ మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం

### కీ.శే. ఎండి రుస్తుంఖాన్ స్మారకార్థం కుమారుల సేవ



**పెద్దేముల్ మే19(జనంసాక్షి)** పెద్దేముల్ మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పెద్దేముల్ గ్రామానికి చెందిన కీ.శే. ఎండి. రుస్తుంఖాన్ గారి జ్ఞాపకార్థం వారి కుమారులు ఎండి. ఆజంఖాన్ మరియు ఆయన సోదరుల ఆధ్వర్యంలో నూతన చలివేంద్రాన్ని మంగళవారం మండల తహసీల్దార్ వెంకటేశ్ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ చంద్రశేఖర్ ల సమక్షంలో తహసీల్దార్ గారి చేతుల మీదుగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్ ప్రసాద్ మాట్లాడుతూ..కీ.శే. రుస్తుంఖాన్ గారి కుటుంబ సభ్యులు ఆయన జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారులకు, కార్యాలయానికి వచ్చే ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడం అభినందనీయం. ఎండలు తీవ్రంగా ఉన్న ప్రస్తుత తరుణంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరంఅని అన్నారు. అలాగే ఆజంఖాన్ మాట్లాడుతూ మా తండ్రి పేరు ఉండాలని, వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చాలనే సంకల్పంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేశాంఅని అన్నారు. తహసీల్దార్ కార్యాలయానికి రోజూ వందలాది మంది రైతులు, ప్రజలు వస్తుంటారు. వారందరికీ ఇది ఉపయోగపడుతుంది అని తెలిపారు. వేసవి కాలం పూర్తయ్యే వరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు చల్లటి మంచినీరు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజలు, దాత కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## చిత్తడిగా మారిన షాపూర్ కల్కొడ రోడ్డు



**మర్పల్లి మే 19 (జనంసాక్షి)** మర్పల్లి మండల పరిధిలోని షాపూర్ నుండి కల్కొడ గ్రామం వరకు నూతన రహదారి నిర్మాణం పనులు ప్రారంభించారు. పాత రోడ్డును తవ్వేసి కంకర పోసి అలాగే వదిలి వేయడంతో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్డు పూర్తిగా చిత్తడిగా మారింది. చిత్తడిగా మారడంతో వాహనదారులు ఇబ్బందికి గురవుతున్నారు. రోడ్డు పూర్తిగా మడుగులుగా మారడంతో ద్విచక్ర వాహనాలు తదితర వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ రోడ్డుపై రాత్రిల్లో ప్రయాణించడం ప్రమాదకరంగా మారింది. రోడ్డు పనులను మధ్యలోనే నిలిపివేయడం పట్ల ప్రజలు నిత్యం నరకయాత్రను అనుభవిస్తున్నారని వాహనదాలరు అంటున్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందే అందుకు సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లే పూర్తి బాధ్యత వహించాలని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుకుంటున్నారు.

# యాలల పీఎం శ్రీ పాఠశాలలో ఘనంగా వేసవి శిబిరం

- విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం!
- హాజరైన ఎంపీడీవో శ్రీనిజ, ఎంఈఓ మహిపాల్ రెడ్డి
- మట్టి పాత్రల తయారీలో విద్యార్థులతో కలిసి సందడి చేసిన అధికారులు



**యాలాల మే 19( జనంసాక్షి ) :** వికారాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని 21 పీఎం శ్రీ పాఠశాలల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు అత్యంత ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరంలో భాగంగా, యాలాల పీఎం శ్రీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌నకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభిస్తోంది. సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొని తమలోని సృజనాత్మక నైపుణ్యాలకు పదును పెడుతున్నారు. శిబిరంలో భాగంగా నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో యాలాల ఎంపీడీవో శ్రీనిజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ–చేతివృత్తుల ప్రాధాన్యతను వివరిస్తూ, స్థానిక కుమ్మరి నిష్ణాతుల చేత మట్టితో చిన్న చిన్న వస్తువుల తయారీని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనిజ స్వయంగా విద్యార్థులతో కలిసి మట్టి వస్తువులను తయారు చేస్తూ, వారితో ప్రత్యక్ష అనుభవాన్ని పంచుకోవడం విశేషం. పర్యావరణానికి అనుకూలమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. నైపుణ్యాల వేదికగా మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సుప్తచేతనావస్థలోని నైపుణ్యాలను, సర్వతోముఖాభివృద్ధిని వెలికితీయడమే ఈ వేసవి శిబిరం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ 15 రోజుల్లో ప్రతిరోజూ ఒక సరికొత్త అంశంపై నిష్ణాతులైన వాలంటీర్లు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇండోర్ గేమ్స్, ఆటలు, పాటలు, దేశభక్తి గేయాలు, చూచిరాత (హ్యాండ్‌రైటింగ్)తో పాటు శాస్త్రీయ నృత్యమైన కూచిపూడిలో ప్రావీణ్యం, మేధస్సుకు పదును పెట్టే ఇంద్రజాలం (మ్యాజిక్ ట్రిక్స్), మరియు చేతివృత్తులపై ప్రత్యక్ష శిక్షణ ఇస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని ఆయన వివరించారు. కుమ్మరి కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధ రామేశ్వర్, కవయిత్రి మొల్ల కళా వేదిక అధ్యక్షులు కేవియం వెంకట్, ఉపాధ్యాయులు భ్రమరాంబ, సంధ్య, భార్గవి, నరేష్, అలాగే విశ్వనాథ్‌పూర్ సర్పంచ్ శివశంకర్ , స్థానిక చేతివృత్తుల కళాకారులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక

- లబ్ధిదారులకు సరిపడని కార్పొరేషన్ రుణాలు.
- కార్పొరేషన్ రుణాలకు శ్రీకారం చుట్టినా నూతన అధ్యక్షుడు చంద్రశేఖర్.




జిల్లేడు చౌదరిగుడా (జనంసాక్షి) రాష్ట్రంలో నిరుద్యోగులు సబ్సిడీ రుణాలు పొందెందుకు తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు చేసింది. ఇందులో భాగంగా జిల్లేడు చౌదరిగుడా మండలంలో మొత్తం 15 కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయగా 129 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. ఆయిల్ పంపు స్కీం 1 ఉండగా 6 దరఖాస్తులు వచ్చాయి. మిల్క్ అనిమల్స్ 5 ఉండగా 78 దరఖాస్తులు వచ్చాయి. ద్విచక్ర వాహనాలు 6 ఉండగా 21 దరఖాస్తులు వచ్చాయి. త్రీ వీలర్ వాహనాలు 3 ఉండగా 24 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. సోమవారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ల లబ్ధిదారుల నుంచి దరఖాస్తు పత్రాలు తీసుకున్నారు. త్వరలోనే హార్హులైన లబ్ధి దారులకు ఈ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు అందిస్తామని తెలిపారు. కార్పొరేషన్ రుణాలు దరఖాస్తు పెట్టిన ప్రతి ఒక్కరికి సరిపడా లేకపోవడంతో మరొకని అదనపు రుణాలు చెల్లించాలని దరఖాస్తు దారులు కోరుతున్నారు. నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రాగానే కార్పొరేషన్ రుణాలకు శ్రీకారం చుట్టారు త్వరలోనే ఎంపిక చేసిన లబ్ధిదారులకు కార్పొరేషన్ రుణాలు అందిస్తామని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## ఈదురు గాలుల బీభత్సం



**మర్పల్లి మే 19 (జనంసాక్షి)** ఈదురు గాలుల బీభత్సానికి మర్పల్లి మండల పరిధిలోని షాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి పెద్ద చెట్లు స్తంభాలు రోడ్డుపై కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్కు అంతరాయం ఏర్పడింది. షాపూర్ గ్రామానికి చెందిన బోయిని మానెమ్మ ఇంటికి తీవ్ర నష్టం వాటిల్లింది ఈదులుగాలుల దాటికి ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ఎగిరిపోవడంతో ఇంట్లో ఉన్న నిత్యవసర సరుకులు పూర్తిగా తడిసిపోయాయి. ఇతర వస్తువులు కూడా పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆమెకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలంటూ బాధితురాలు బోరున విలపిస్తుంది. అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం నుంచి ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# 2027 జనగణనకు ప్రజలు సహకరించండి



**మల్కాజిగిరి మే 19 (జనంసాక్షి)** ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న జనగణన -- 2027 కార్యక్రమానికి ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగవార్ ఒక ప్రకటనలో కోరారు. జనగణన సిబ్బంది ప్రతి ఇంటికీ వచ్చి వివరాలు సేకరిస్తారు. పౌరులు తమకు సంబంధించిన సరైన, నిజమైన సమాచారాన్ని అందించాలి. సిబ్బంది తమ వెంట గుర్తింపు కార్డులను ఉంచుకుంటారు. ప్రజలు వాటిని పరిశీలించిన తర్వాతే వివరాలు తెలపవచ్చు. దేశ ప్రణాళికల రూపకల్పనలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని, అందుకే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. గృహ యజమానులు, అపార్ట్‌మెంట్, కాలనీ సంక్షేమ సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు సిబ్బందికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ప్రవేశ పరీక్షలో తొలి స్థానం సాధించిన విద్యార్థిని మల్లాడి రుషిని ఘనంగా సన్మానించిన కల్వకుంట్ల తారక రామారావు



**హైదరాబాద్, మే 19 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఇంజినీరింగ్, వ్యవసాయ మరియు వైద్య సాధారణ ప్రవేశ పరీక్ష--2026 ఫలితాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో తొలి స్థానం సాధించిన ఉప్పల్‌కు చెందిన విద్యార్థిని మల్లాడి రుషిని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కే టి ఆర్ ఘనంగా సన్మానించారు. ప్రవేశ పరీక్షలో 156.63 మార్కులు సాధించి రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానం పొందిన మల్లాడి రుషి విజయాన్ని అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఒక విద్యార్థిని కఠోర శ్రమ, పట్టుదల, క్రమశిక్షణతో రాష్ట్రంలోనే తొలి స్థానం సాధించడం ప్రతి విద్యార్థికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రుషిని నానక్‌రామ్‌గూడలోని నివాసానికి తీసుకెళ్లి ప్రత్యేకంగా అభినందించారు. ఆమెకు సత్కారం నిర్వహించి, నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. రుషి తల్లిదండ్రులను కూడా అభినందిస్తూ, పిల్లల విజయాల్లో తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ, తెలంగాణ విద్యార్థులు దేశవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రైవేటు విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే రాష్ట్రం విద్యా రంగంలో మరింత ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. నేటి యువత లక్ష్యసాధన కోసం కృషి చేస్తే అసాధ్యమనే మాట ఉండదని మల్లాడి రుషి నిరూపించిందని కొనియాడారు. ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఉప్పల్ ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో తొలి స్థానం సాధించడం గర్వకారణమని అన్నారు. రుషి విజయం ఉప్పల్ నియోజకవర్గ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు తాము కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రుషి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రుషిని అభినందించేందుకు పలువురు విద్యార్థులు, స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మల్లాడి రుషి సాధించిన ఈ ఘన విజయం ఉప్పల్ ప్రాంతంతో పాటు తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ బ్యాడ్మింటన్‌కు మరో స్వర్ణ కిరీటాలు




మల్కాజిగిరి మే 19(జనంసాక్షి) గోవాలో జరిగిన ప్రతిష్టాత్మక యోనెక్స్ సన్‌రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ అండర్-13 ర్యాంకింగ్ టోర్నమెంట్ లో తెలంగాణకు చెందిన యువ బ్యాడ్మింటన్ క్రీడాకారులు షాన్వి రెడ్డి నిమ్మా , అయోషా కోరుకొండ అద్భుత ప్రతిభ కనబరిచి సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించి తెలంగాణ క్రీడా వైభవాన్ని జాతీయ స్థాయిలో మరోసారి చాటిచెప్పారు. అలాగే అండర్-13 బాలుర విభాగంలో ఆరోర కూడా స్వర్ణ పతకం సాధించి తెలంగాణకు మరింత గౌరవాన్ని తీసుకొచ్చారు. టోర్నమెంట్ మొత్తం అసాధారణ ఆటతీరుతో ప్రత్యర్థులను అధిగమిస్తూ ఫైనల్ వరకు అజేయ ప్రదర్శన కనబరిచిన ఈ యువ క్రీడాకారులు అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. చిన్న వయసులోనే ఒత్తిడిని తట్టుకొని చూపించిన ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల వారి విజయాలకు ప్రధాన బలంగా నిలిచాయని కోచ్‌లు పేర్కొన్నారు. తెలంగాణ నుంచి జాతీయ స్థాయిలో వరుస విజయాలు సాధిస్తున్న ఈ యువ క్రీడాకారులు భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై కూడా దేశానికి పతకాలు తీసుకురావాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్ర యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఈ విజయాలు మరెందరో చిన్నారుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నాయని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా షాన్వి రెడ్డి నిమ్మా, అయోషా కోరుకొండ మరియు ఆరోరలను బ్యాడ్మింటన్ క్రీడా ప్రతినిధులు, కోచ్‌లు, మాజీ క్రీడాకారులు, క్రీడాభిమానులు హృదయపూర్వకంగా అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సెంట్రింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికై సమ్మె బాట పట్టిన కార్మికులు



**జనం సాక్షి ఫరూఖ్ నగర్** భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న సెంట్రింగ్ కార్మికులు తమ సమస్యలకోసం పనులు బంద్ చేయాలని నిర్ణయించినట్లు షాద్ నగర్ సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షులు నడికూడ ఆంజనేయులు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా షాద్ నగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో అత్యంత ప్రమాద భరితమైన పని అని, గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పనిలో మరణిస్తే 10 లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లిస్తున్నారని దానిని 20 లక్షల రూపాయలకు పెంచాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై గత 6 సంవత్సరాలుగా పోరాటం చేస్తుంటే ఏ ప్రభుత్వాలు పట్టించుకోక పోవడంతో ఈ సమ్మె చేస్తున్నట్లు ఇది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. అలానే కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డు లేకున్నా పనిలో మరణిస్తే పోలీస్ కేసు ఆధారంగా నష్ట పరిహారం చెల్లించాలని, నిర్మాణ ప్రదేశాలలో దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పుడు ఉన్న స్కేర్ ఫీట్ రేట్ ను పెంచాలని, ప్రతి యూనిట్ కు 300 గజాల స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రంగంపల్లి ఆంజనేయులు, అధ్యక్షులు నడికూడ ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షులు సబావత్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి పత్లావత్ రమేష్ నాయక్ , కోశాధికారి టేకులపల్లి నర్సింలు, శ్రీను కు నాయక్, చందు, అలిబయి, రాములు, చౌలపల్లి రవి, రామచంద్ర, సూర్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనేతకు నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు



**అబ్దుల్లాపూర్ మెట్ , మే 19( జనం సాక్షి ) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధి లోనిఅనాజ్‌పూర్‌లో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా సిపిఎం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు, అనాజ్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ వరకల బాలరాజు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల కోసం చివరి శ్వాస వరకు కమ్యూనిస్టుగా జీవించిన ఆదర్శనేత సుందరయ్య అని కొనియాడారు. “సమాజమే నా ఇల్లు, ప్రజలే నా పిల్లలు” అనే భావనతో స్వంత పిల్లలను కూడా కనకుండా, తన ఆస్తిని ప్రజలకు పంచిపెట్టిన మహానేత సుందరయ్య అని పేర్కొన్నారు. నేటి రాజకీయ నాయకులు ఇలాంటి మహానేతలను ఆదర్శంగా తీసుకుని ప్రజల కోసం పనిచేయాలని సూచించారు.సుందరయ్య ఆశయ సాధన కోసం ఆయన చూపిన మార్గంలోనే కొనసాగుతూ, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుండె శివకుమార్, ముత్యాలు, శ్రీనివాస్, జంగయ్య, శివ, హరీష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మండల పార్టీ అధ్యక్షులు సైనికుల పని చేయాలి

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



**యాచారం, మే19(జనం సాక్షి )** యాచారం మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన మండల అధ్యక్షులు సైనికుల్లా పని చేయాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియమితులైన మేడిపల్లి గ్రామానికి చెందిన మోటే శ్రీశైలం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు రంగారెడ్డి రాష్ట్ర యువ నాయకులు అభిషేక్ రెడ్డిని కలసి సాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మల్ల రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పదవులు అలంకారం కోసం కాదు గొప్ప బాధ్యత అని అన్నారు కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలందరికీ చూడాలని అన్నారు అభివృద్ధి కుల విమర్శలు ఎప్పటికప్పుడు ఎండ కట్టాలని అన్నారు పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు కార్యకర్తకు ఎలాంటి ఆపద వచ్చిన ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముచర్ల సంపత్,ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి నాయకులు ఆడాల గణేష్, బాలరాజ్, కందుకూరి బాలరాజ్, జంగారెడ్డి,మహేష్, జంగయ్య, మేడిపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట, మే 19 (జనం సాక్షి )** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద గౌడ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా ఎస్ బి ఐ సిఏసి మేడ్చల్ 61991 బృందం 25 కిలోల బియ్యం అందజేయగా, దాతలు కూరగాయలను అందించి అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# ఘట్‌కేసర్‌లో సమస్యల పరిష్కారంపై కమిషనర్ ప్రత్యేక దృష్టి

## పారిశుధ్యం, జనగణన, కార్మికుల భద్రత, క్రీడా మైదానాల అభివృద్ధిపై అధికారులకు కీలక ఆదేశాలు

**ఘట్‌కేసర్, మే 19 ( జనం సాక్షి ):** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించే దిశగా పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఘట్‌కేసర్ వార్డ్ ఎన్ఎఫ్‌సీ నగర్‌లో కొనసాగుతున్న జనగణన ప్రక్రియను పరిశీలించి పనులను వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం శానిటరీ వర్కర్స్ గ్రూప్ కార్మికులతో సమావేశమై వారి సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్మికులకు అవసరమైన సేఫ్టీ గేర్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. తదుపరి ఎదులాబాద్ వార్డ్



పరిధిలోని ఊర్వైగడ్డ ప్లేగ్రౌండ్‌ను సందర్శించిన కమిషనర్, క్రీడాకారులు మరియు స్థానిక ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వాణి, ఇంజనీరింగ్ విభాగం డీఈ నరేష్, శానిటేషన్ విభాగం డీఈ శ్రీనివాస్, ఏఈఈ చంద్రశేఖర్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయాల సాధనకు యువత ముందుకు రావాలి

## ఘట్‌కేసర్‌లో ఘనంగా సుందరయ్య 41వ వర్ధంతి నిర్వహణ

**ఘట్‌కేసర్, మే 19 ( జనం సాక్షి ):**త్యాగానికి, ఆదర్శ రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ సబిత, సీనియర్ నాయకుడు చింతల యాదయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఘట్‌కేసర్‌లోని సిపిఎం కార్యాలయంలో సుందరయ్య 41వ వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆదర్శవంతమైన విలువలతో రాజకీయాలు చేయడం కమ్యూనిస్టులకే సాధ్యమని, అందుకు సుందరయ్య జీవితం గొప్ప ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా చిన్ననాటి నుంచే పోరాటం చేసిన మహానేత సుందరయ్య అని కొనియాడారు. తెలంగాణలో జమీందారీ, రజాకారుల దమనానికి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ



సాయుధ పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం కూలీ పెంపు, భూమి పంపిణీ వంటి అంశాలపై సంఘాలను ఏర్పాటు చేసి అనేక పోరాటాలు నడిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొయ్యడ చంద్రమోహన్, ఇనాయత్ ఖాన్, డి పోచయ్య, ఎన్ భవాని, పి ఐశ్వర్య, ప్రవళికతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలి టౌన్‌షిప్ నీటి సమస్య పరిష్కరించాలి: పరమేశ్వర్ రెడ్డి

## జలమండలి ఈడి పంకజకు వినతిపత్రం చేసిన పరమేశ్వర్ రెడ్డి,కాలనీవాసులు

**కాప్రా, మే 19 (జనం సాక్షి) :** కాప్రా సర్కిల్ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్‌షిప్ త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పద్మశాలి టౌన్‌షిప్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తో కలిసి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 132 ఎకరాల్లో విస్తరించి ఉన్న పద్మశాలి టౌన్‌షిప్‌లో సుమారు 2400 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ కాలనీ డంపింగ్ యార్డ్‌కు దగ్గరగా ఉండటంతో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమైపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారు. కలుషిత నీరు తాగి చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యం పాలవుతున్నారు" అని వివరించారు. ప్రధానంగా పద్మశాలి టౌన్‌షిప్‌లో త్రాగునీటి వసతి వెంటనే కల్పించాలి. అవసరమైతే కొత్త రిజర్వాయర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైప్ లైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించి జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో: ఏఎస్ రావు



నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ , మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, ఆకారపు అరుణ్ ,దేవి రెడ్డి ,పద్మశాలి టౌన్‌షిప్ కాలనీ ప్రతినిధులు ముప్పు రామారావు, పండాల అనురాధ, యాదగిరి గౌడ్, మమతా విజయ్, నారా జనార్ధన్, వనం విజయ్ కుమార్, ఓవల్ దాస్ చక్రపాణి, దొంతా శ్రీనివాస్, మేకల సురేఖ వేణు, దీపా అరవింద్, కరుణాకర్, యేముల మధుసూధన్, పున్న నవనీత, శేషు, బింగి ఉదయ భాస్కర్, సుకన్య రజనీకాంత్, పల్లవి శ్రీనివాస్, శ్రీనివాస్ వర్మ, జయకర్, సుంత పెద్దబొమ్మ అర్చన, నాగమణి, కవిత స్వాతి, ప్రియాంక, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# అరుంధతి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన శంభీపూర్ క్రిష్ణ



**నిజాంపేట్ మే 19( జనం సాక్షి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ గ్రామానికి చెందిన కంజర్ల అశోక్ (ఇటీవల రోడ్డు ప్రమాదంతో గాయపడగా) గొప్పరాజు నారాయణ(జాండిస్ వ్యాధితో) బాధపడుతూ నగరంలోని అరుంధతి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా సంబంధిత వైద్యులను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన నాణ్యతమైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో తాను వారికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ వారు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల శ్రీనివాస్ యాదవ్, బండారి మహేందర్ యాదవ్, సుధాకర్ రెడ్డి, భరత్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు ఈ శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, నర్సింగ్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, మరియు కుటుంబ సభ్యులు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుంకుంట హెచ్‌బిఎల్ బ్యాటరీ కంపెనీలో

# ట్రాఫిక్ పోలీసుల అవగాహన



**శామీర్ పేట్, మే 19(జనం సాక్షి )** మల్కాజిగిరి కమిషనర్ ఆఫ్ పోలీస్ సుమతి, మల్కాజిగిరి ట్రాఫిక్ డిసిపి రాహుల్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారంరోజు అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌బీఎల్ తూముకుంట బ్రాంచ్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు , సీఐ పవన్ కుమార్ రెడ్డి , ఎస్సై నవీన్ రెడ్డి, ముఖేష్, హెచ్ బి ఎల్ ప్లాంట్ ఉద్యోగులు తూముకుంట కలిసి ఉద్యోగులకు వివిధ ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఉద్యోగులకు హెల్మెట్ ధరించడం, మైనర్లతో వాహనాలు నడపకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని మరియు డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలు మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.

# విఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## అధ్యక్షురాలు గౌరమ్మ



**కొడంగల్ ,మే19 (జనం సాక్షి ):** విఓ ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కొడంగల్ మండల విఓఏల అధ్యక్షురాలు గౌరమ్మ పేర్కొన్నారు. కొడంగల్ మండల మహిళా సమాఖ్య కార్యలయం ముందు రాష్ట్ర విఓఏ జేఏసీ పిలుపుమేరకు టెంట్ వేసుకొని సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విఓ ఏల దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, కనీస వేతనం రూ.20000 కు పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సెర్ప్ ఉద్యోగుగా గుర్తించి హెచ్ఆర్ఏ వర్తించేలా చూడాలన్నారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించి భారత బీమా కల్పించాలన్నారు. 58 జీవోను సవరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఓఏ ల ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, కార్యదర్శి రమేష్, కోశాధికారి అంజయ్య, విఓఏలు పెంటప్ప, బసంత్, మొగులప్ప, నజీర్, వరాలమ్మ,బి.మంజుల, సరోజ,సుజాత,మంజుల,మమత,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ సర్కిల్ ప్రజలు ఎదుర్కొంటున్న

# తాగునీటి సమస్యలను పరిష్కరించాలి

- జలమండలి ఈడి పంకజను కలిసిన మాజీ మేయర్ అజయాయాదవ్ తదితరులు
- నిరంతర తాగునీటి సరఫరా జరిగేలాచర్యలు తీసుకోవాలని అజయ్ యాదవ్ వినతి



**బోడుప్పల్-జనంసాక్షి** బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నేతృత్వంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మల్కాజిగిరి రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజను కలసి విన్నవించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో నీటి సమస్యలున్న ప్రాంతాలను ఈడికి వివరించారు. చాలా కాలనీలలో నీటిసరఫరాలో తక్కువ ప్రెజర్ కారణంగా ప్రజలకు సక్రమంగా తాగునీరు అందడంలేదని, దీంతో పలు కాలనీల ప్రజలు తాగునీటి కోసం నానా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందని అజయ్యాదవ్ ఈడి దృష్టికి తీసుకెళ్లారు. వేసవి కాలంలో ప్రజల తాగునీటి ఇబ్బందులను గుర్తించి యుద్ధప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలని ఈడిని కొ రారు. సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో తాగునీటి సరఫరా నిరంతరాయంగా జరిగే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ మేయర్ అజయ్ యాదవ్ ఈడి పంకజకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొమ్మకు కల్యాణ్ కుమర్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఉప్పుగల్ల ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పాఠశాలలో నాణ్యమైన విద్య

## మాస్టర్ ట్రైనర్ తిమ్మప్ప



**కొడంగల్ ,మే 19 (జనం సాక్షి):** కొడంగల్ ప్రాజెక్ట్ రుద్రారం సెక్టర్ రైతు వేదికలో పీడజీ ప్రథమ,అగాఖాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఎల్లప్ప హాజరయ్యారు. మాస్టర్ ట్రైనర్ తిమ్మప్ప మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ పాఠశాలలు కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు. ఆటలు, పాటల ద్వారా పిల్లలకు విద్య బోధిస్తున్నామని చెప్పారు. అలాగే శారీరక వికాసం, భాషా వికాసం, బుద్ధి వికాసం, పూర్వ గణిత వికాసం తదితర ఐదు అభివృద్ధి అంశాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని వివరించారు. ఈ సి డి ఏస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సుమలత, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సంపత్ పిల్లలకు ఐదు అభివృద్ధి అంశాలపై పలు ఆటలను నిర్వహించారు. దాదాపు 40 మంది పిల్లలు ఆటలు, పాటలు, కథలు, సంభాషణలు, పూర్వ గణిత భావనలు ప్రదర్శించి తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా భాషా, మేధస్సు, సామాజిక అభివృద్ధి, సృజనాత్మకత వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, పిల్లల రిపోర్ట్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో టీజిఐఎల్‌పి మండల కోఆర్డినేటర్ భూపతి,కోచెస్‌లు, అంగన్వాడీ టీచర్ హాఫిజ్ బేగం, పిల్లలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జనగణనకు ప్రజలు సహకరించాలి

## అలియాబాద్ మున్సిపల్ కమీషనర్ వెంకట్ రెడ్డి



శామీర్ పేట్, మే 19(జనం సాక్షి ) ప్రభుత్వ ఆదేశాల మేరకు జనగణన -- 2027 కార్యక్రమంలో భాగంగా జనగణన సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఇంటికి సంబంధించి జనగణన వివరాలు సేకరించనున్నందున ప్రజలు సహక రించాలని అలియాబాద్ మున్సిపల్ కమీషనర్ వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజలందరూ జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించి, సరైన, నిజ మైన సమాచారాన్ని ఇవ్వవలసిందిగా కోరారు . సిబ్బంది గుర్తింపు కార్డులను కలిగి ఉండగా, ప్రజలు వివరాలు అందించే ముందు వాటిని పరిశీలించవచ్చు నన్నారు. జనగణన సమాచారం దేశ అభివృద్ధికి సంబందించిన ప్రణాళిక రూప కల్పన ప్రముఖ పాత్ర వహిస్తుంది కాబట్టి పౌరు లందరు జనగణన సిబంధికి సమాచార సేకరణలో సహకారం అందించాలని పేర్కొన్నారు. గృహ యజమానులు, అపార్ట్‌మెంట్ సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాలు మరియు స్థానిక ప్రజాప్రతి నిధులు జనగణన సిబ్బందికి అవసరమైన సహకారం ఇవ్వాలని కోరారు.

# తాగునీటి సమస్య తలేత్తకుండా చూస్తాం

## సర్పంచ్ గాండె ప్రవీణ్ కుమార్



**కుల్కచర్ల,మే 19(జనం సాక్షి ):** గ్రామంలో తాగునీటి సమస్య తలేత్తకుండా చూస్తాం అని స్థానిక సర్పంచ్ గాండె ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని కుసుమ సముద్రం గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని యాదవ కాలనీ, చెంచు కాలనీలో నూతన మోటర్ మరమ్మతులు చేయించారు. అనంతరం సర్పంచి ప్రవీణ్ మాట్లాడుతూ..గ్రామ ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయడమే తమ లక్ష్యం అని అన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేశవులు, వార్డు సభ్యులు దొంగల గంగపురి, గ్రామస్తులు దొంగల బాలయ్య, తిరుపతయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్లపల్లిలో విషాదం



కొందుర్గు మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామంలో మంగళవారం ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎద్దు యాదమ్మ అనే మహిళ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు యాదమ్మ ఆత్మహత్యకు ముందు ఒక లేఖ (సూసైడ్ నోట్) రాసిపెట్టింది. ఆ పేపర్‌లో కొందరి పేర్లు ప్రస్తావిస్తూ, "నా చావుకు వీరే కారణం" అని ఆమె పేర్కొన్నట్లు తెలిసింది. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు ఎద్దు సందీప్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు కొందుర్గు ఎస్ఐ రవీందర్ నాయక్ మీడియాకు తెలిపారు. ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు, లేఖలోని వివరాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర కాంట్రాక్ట్ మరియు మై గ్రేడ్ యూనియన్‌కు గుర్తింపు



**నిజాంపేట్ మే 19( జనం సాక్షి)** అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం గత 30 సంవత్సరాలు కార్మికుల సమస్యలపై మజ్దూర్ యూనియన్‌లో కీలక పదవులు చేపట్టి అసంఘటిత రంగం పట్ల కృషి చేస్తున్న నాయకుడు కె .రంగారావు. అలాగే ఆయన స్థాపించిన తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ అండ్ మై గ్రేట్ యూనియన్ కు లేబర్ కమిషనర్ భరత్ నాద్ ను నియమించడం, ఈ యూనియన్ పై అనుకూలంగా విచారనాశీతరశీ రావడంతో యూనియన్ గుర్తింపు లభించింది. ఈ మేరకు మంగళవారం ఐడిపిఎల్ కార్యాలయం నందు లేబర్ కమిషనర్. అడిషనల్ లేబర్ కమిషనర్ చంద్రశేఖర్ , డిస్టిక్ డిసిఐ నీలమ్మ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ అండ్ మై గ్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడికి యూనియన్ రిజిస్ట్రేషన్ నంబర్ పత్రాన్ని కె రంగారావు అధ్యక్షుడికి అందజేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అసంఘటిత, కార్మికుల హక్కుల సమస్యల పట్ల కార్మికులకు అంతే పోరాటం చేస్తూ ఎంతోమందికి నష్టపరిహారాలు , కార్మికు న్యాయం జరిగాయన్నారు. భాగంగానే తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ అండ్ మై గ్రేట్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు పొందిందని అట్టి . రిజిస్ట్రేషన్నో నెంబర్ /128/ తెలంగాణ( టి జి) అని తెలిపారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల అస్సాం మహారాష్ట్ర, బీహార్ తదితర రాష్ట్రాల కార్మికులే కాకుండా 2022 సం . ఆయా జిల్లాలో వరంగల్, సంగారెడ్డి, మల్కాజ్గిరి మేడ్చల్, అదిలాబాదు, రంగారెడ్డి జిల్లాలో లేబర్ ఆఫీసర్లు ఎంక్వయిరీ చేసి కమిషనర్ రిపోర్ట్ ఇచ్చిన అనంతరం ఈ యూనియన్ పేరు మీద దగ్గర వేల మంది అసంఘటిత కార్మికులు సభ్యత్వం పొందారన్నారు. ఇందిరన్నారు రన్నారు. లేబర్ కమిషనర్‌కి, కార్మికులకి ఇందులో పాల్గొని తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి నా తోటి ఆఫీస్ వేలాదిమంది అసంఘటిత కార్మికులకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణ మొత్తం అసంఘటిత రంగంలో ప్రతి సమస్య మీద పోరాటం చేసి ప్రతి కార్మికుడికి న్యాయం చేసే దిశగా సేవలందిస్తానని తెలిపారు.. ఈకార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ కార్మికులు, కర్షకులు రామేంద్రనాథ్, విజయయాదవ్, కోటేశ్వరరావు, నరసింహులు, రమేష మోడీ, వీళ్ళందరూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అందజేసిన చంద్రశేఖర్ కి నీళ్లమ్మ మేడం కమిషనర్ కి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలకు విరామం లేని వినోదాన్ని అందించడం 'డిష్ టీవీ' లక్ష్యం

## సిఆర్ఓ సుఖ్ప్రీత్ సింగ్




**శేరిలింగంపల్లి, మే 19 (జనంసాక్షి) :** దక్షిణ భారతదేశ ప్రజలకు విరామం లేని మెరుగైన వినోదాన్ని అందించడమే తమ లక్ష్యం అని డిష్ టీవీ ఇండియా డిష్ టీవీ ఇండియా లిమిటెడ్ చీఫ్ రెవెన్యూ ఆఫీసర్ సుఖ్ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. మాదాపూర్ ఐటిసి కోహినూర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన డిష్ టివి ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్ ధబోల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని డిష్ టివి ని లాంచింగ్ చేశారు. ఈ సందర్భంగా సుఖ్ప్రీత్ సింగ్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో డిష్ టివి కి ఎప్పటినుండో విశేష ఆదరణ లభిస్తుందని, ఇందులో భాగంగానే దక్షిణ భారతదేశ ప్రజలకు మరిన్ని విస్తృత సేవలను అందించాలని, ప్రధానంగా విరామంలేని మెరుగైన వినోద కార్యక్రమాన్ని అందించాలన్నదే తమ ప్రధాన లక్ష్యం అని వివరించారు. ఇందులో భాగంగానే నామమాత్రపు 149 రూపాయల నెలవారి రీఛార్జ్ ప్యాక్ తో ఎలాంటి విరామం లేని మంచి నాణ్యత కలిగిన టివి కార్యక్రమాలను అందించడంతోపాటు ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించే దిశగా ఒక నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని, తప్పకుండా ఎందుకు ఔత్సాహికుల నుండి, డిష్ టివి విశేష ఆదరణ లభిస్తుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. రీచార్జిల గ్యాప్ లు, తాత్కాలిక అంతరాయాల వల్ల వినియోగదారులు తమకిష్టమైన టివి కార్యక్రమాలను మిస్ కాకూడదని, అందుకే చిన్న ప్యాకేజీ ద్వారా పెద్ద మొత్తం వినోదాన్ని పంచాలన్నదే తమ ప్రధాన ఆశయమన్నారు. ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యతనిచ్చే విన్నూత్న ఒరవడిని తీసుకొని రావడంద్వారా డిష్ టివి దక్షిణ భారతదేశంలో ప్రధాన టివి గా నిలిచిపోయేలా ప్రతి కార్యక్రమాన్ని వినియోగదారుడే లక్ష్యంగా చేసుకొని రూపొందిస్తూ ముందుకు సాగుతామని సుఖ్ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. గత 22 సంవత్సరాలుగా దక్షిణ భారత దేశంలోని ప్రతి ఇంటిని డిష్ టివి సంతుష్టులను చేస్తుందని, మున్ముందుసైతం ఇదే పంథాను మరింతగా అలవర్చుకుంటూ వినోదమే పరమావధిగా తమ కార్యాచరణ ఉండబోతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిష్ టివి ఇండియా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టిని సాధించండి

**శేరిలింగంపల్లి, మే 19 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో శానిటేషన్, ప్రజా అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులంతా దృష్టిని సారించాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జోన్ పరిధిలోని కందికుంట లేక్ ప్రాంతాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కందికుంట లేక్ పరిసరాల పరిశుభ్రత, సంరక్షణ చర్యలపై ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ అండ్ శానిటేషన్ విభాగానికి సంబంధించిన అడిషనల్ కమిషనర్ నిజాంపేట్ సర్కిల్ లో ఆకస్మిక తనిఖీని నిర్వహించి ప్రధానంగా మెయిన్ రోడ్లు, ట్రాన్స్ఫర్ స్టేషన్స్, గతంలో తొలగించిన జివిపి లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా క్రమం తప్పకుండా చెత్తను తొలగించాలని, శానిటేషన్ అధికారులపై ప్రత్యేక దృష్టిని సారించాలని, పరిసరాల పరిశుభ్రతతోపాటు షాపుల వద్ద బిన్ లను ఏర్పాటు చేయని షాపులవద్ద వ్యాపార నిర్వహణను



అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతిరోజూ తప్పనిసరిగా తమ పరిసరాలతో పాటు ఎక్కడ చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

# టి .జి.ఎంప్లాయిస్, పెన్షనర్లకు హెల్త్ కార్డ్స్

**అంబర్పేట్ ఏప్రిల్ 19( జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలులో భాగంగా ప్రత్యేక ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ (ఇ.హెచ్. సి. టి ) ఏర్పాటు చేసింది. ఈ పథకం కోసం ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు మరియు వారి కుటుంబ సభ్యుల వివరాలు( ఐ.ఎఫ్. ఎం ఐ.ఎస్ - హెచ్ఆర్ ) మ్యాడ్యూల్లో సేకరించిన విషయాలను అప్లోడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అన్ని శాఖలు, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్స్, పెన్షన్ అధికారులు, మరియు డి డి వో లు 31- 05- 2026 లోపు తప్పనిసరిగా వివరాలు నమోదు చేయాలని, ఈ ప్రక్రియ అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ప్రభుత్వం సూచించింది.